





## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంప్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చింతకాని మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం అయింది. రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు ఆర్.రవిందర్‌రావు, ఆర్గనైజర్ జిల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు




రవిందర్‌రావు, ఆర్గనైజర్ జిల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వృద్దాప్యంలో ఉండి సుదూర ప్రాంతాల్లోని హాస్పిటల్‌కు వెళ్లలేని వారికి, వికలాంగులకు, విశ్రాంత ఉద్యోగులకు వారి గ్రామానికే రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్య బృందం వచ్చి, ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందజేస్తామని తెలిపారు. వైద్యం అందించాల్సిన ప్రతీ చోట తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవయ్య, ఉప్పలయ్య, సాయికుమార్, గ్రామ సర్పంచ్ నూతలపాటి మంగతాయమ్మ, గ్రామ పెద్దలు నూతలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.